క్లుప్తంగా

మినీ ట్యాంక్‌బండ్ పనుల పరిశీలన



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని గుండ్లచెరువు మినీ ట్యాంక్‌బండ్ పనులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్ మాట్లాడుతూ.. 2016లో గుండ్లచెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మారుస్తూ, రూ. 4కోట్ల58లక్షలతో పనులకు శంకుస్థాపన చేశారన్నారు. కానీ పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. మల్లారెడ్డి, పెర్కిట్ చెరువులను సైతం మినీ ట్యాంక్‌బండ్‌లుగా మార్చేముందు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు సాయిబాబాగౌడ్, రవి, పోశెట్టి, బాలకిషన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

డ్రెయినేజీలు నిర్మించాలి



రుద్రూర్: వర్ని మండలం శ్రీనగర్‌లో రామ మందిరం పక్కన ఉన్న కాలనీలో సీసీ డ్రెయినేజీలు, రోడ్లు నిర్మించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం పార్టీ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. అధికారులు స్పందించి తమ కాలనీలో డ్రెయినేజీలు, రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి న్యాయం చేయాలని కోరారు. నాయకులు సన్నేసాబ్, గాయత్రి, సాయిబాబు, లక్ష్మి, సుజాత, సాయిలు ఉన్నారు

వరిలో మోతాదుకు మించి యూరియా వాడొద్దు



బాల్కొండ: వరిలో మోతాదుకు మించి యూరియా వేయావద్దని ఏవో మహేందర్‌రెడ్డి అన్నారు.మండలంలోని వన్నెల్(బి)లో సోమవారం ఆయన వరి పంటను పరిశీలించారు. మోతాదుకు మించి యూరియా వేస్తే చీడపీడలు అధికంగా అవుతాయన్నారు. వరిలో తెగుళ్ల, చీడపీడల నివారణకు ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ఉప సర్పంచ్ కిషన్, ఏఈవో నిహారిక, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మోర్తాడ్: మోర్తాడ్‌లో ప్రజానిలయంలో సోమవారం సుంకెట్‌కు చెందిన వివిధ యువజన సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. పటేల్స్ యూత్, అంబేద్కర్ యూత్, స్నేహ యూత్‌ల సభ్యులు, పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు, నాయకులు సుధీర్, సంతోష్, సాయిరెడ్డి, రాజు, పరంజ్యోతి, ప్రణయ్ పాల్గొన్నారు.

బోగస్ ఓట్లు తొలగించాలి



భీమ్‌గల్: ఓటరు జాబితాలో బోగస్ ఓట్లను తొలగించాలని అదనపు కలెక్టర్ చిత్రామిశ్ర అధికారులకు సూచించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆమె అధికారులు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చిత్రామిశ్ర మాట్లాడుతూ.. ఒకే ఇంటి నంబర్‌పై ఎక్కువ సంఖ్యలో ఓటర్లు ఉన్నట్లయితే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి బోగస్ ఓట్లు తొలగించాలన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించుటకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు.

'కాంగ్రెస్ టికెట్ల' కోసం దరఖాస్తు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌కు చెందిన మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి ఆర్మూర్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు అందజేశారు.

రుద్రూర్: బాన్సువాడ నియోజక వర్గ కాంగ్రెస్ టికెట్ కోసం చందూర్ జెడ్పీటీసీ, జెడ్పీ ఫ్లోర్ లీడర్ అంబర్‌సింగ్, వర్ని మాజీ వైస్ ఎంపీపీ, ఎంపీటీసీల ఫోరం మాజీ రాష్ట్ర కన్వీనర్ యలమంచిలి శ్రీనివాస్ దరఖాస్తు చేశారు.

భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలు



ఆర్మూర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మాక్లూర్‌లో మహాలక్ష్మి ఆలయం వద్ద పుట్టలో పాలుపోస్తున్న మహిళలు



పోతంగల్‌లో ఆవు పాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

పెర్కిట్/మాక్లూర్/ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/రెంజల్/నవీపేట/బోధన్‌టౌన్/బాల్కొండ/మోర్తాడ్/వేల్పూర్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సోమవారం నాగపంచమి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళలు స్థానిక ఆలయాలు, పుట్టల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పుట్టలో పాముల కోసం పాలు పోశారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న మహిళలు పుట్టింటికి వచ్చి అన్నదమ్ములకు కళ్లు కడిగి ఆశీర్వదించారు. బోధన్‌లోని సంతాన నాగమ్మ ఆలయంలో ఎమ్మెల్యే షకీల్ పుట్టలో పాలు పోసి, పూజలు చేశారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. శివాలయంలో ఆర్డీవో రాజాగౌడ్ పూజలు నిర్వహించారు. అంతకుముందు ఉదయం అన్ని మండలాలాల్లో విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ సహా పలు హిందూ సంస్థల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేశారు.



బోధన్‌లో పుట్టలో పాలు పోస్తున్న ఎమ్మెల్యే షకీల్



తాడ్‌బిలోలిలో..



నవీపేటలో..



ముప్కాల్‌లో పడిలేచిన మర్రి చెట్టు వద్ద..



సుంకెట్‌లో..



పడగల్‌లో..

కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

ఎడపల్లి(బోధన్): బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు అందరు కలిసికట్టుగా పనిచేయాలని మహారాష్ట్ర ప్రాంత పండరీపూర్ ఎమ్మెల్యే సమాధాన్ మహాదేవ్ ఔతాడే అన్నారు. మండలంలోని జానకంపేట్‌లో సోమవారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డీ



మాట్లాడుతున్న సమాధాన్ మహాదేవ్ ఔతాడే

మోహన్‌రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సుధాకర్‌చారి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, ఇంద్రకరణ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కార్యదర్శుల నియామకం

బోధన్: నూతనంగా ఏర్పడిన సాలూర మండల బీజేపీ ప్రధాన కార్యదర్శులుగా కుమ్మన్‌పల్లి గ్రామానికి చెందిన గంగన్ నర్సింలు, హున్సా గ్రామానికి చెందిన కచ్చుకాయల సాయినాథ్ నియమితులయ్యారు. పట్టణంలో సోమవారం మహారాష్ట్ర ప్రాంత పండరీపూర్ బీజేపీ ఎమ్మెల్యే సమాధాన్ మహాదేవ్ ఔతాడే, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, నర్సింహారెడ్డితో కలిసి వారికి నియమాకపత్రాలను అందించారు. పార్టీ మండల అధ్యక్షుడు



నియామకపత్రాన్ని అందిస్తున్న బీజేపీ నేతలు

గోనే ప్రవీణ్, నాయకులు శ్రీధర్, సుధాకర్ చారి, మున్సిపల్ కౌన్సిలర్ వినోద్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పెర్కిట్(ఆర్మూర్): బీజేపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మహారాష్ట్రలోని వని నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి బాబురావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆలూరు మండల కేంద్రంలో బూత్ అధ్యక్షుల, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్యవంతులను



మాట్లాడుతున్న సంజీవ్‌రెడ్డి బాబురావు

చేయాలన్నారు. నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్, జీవీ నర్సింహారెడ్డి, పాలెపురాజు, విజయభారతి, అందాపూర్ రాజేష్, రోహిత్‌రెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి

బాల్కొండ: రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుకు బీజేపీని గెలిపించాలని కర్ణాటక రాష్ట్రంలోని నిప్పని నియోజకవర్గ ఎమ్మెల్యే జోల్లే శశికళ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం బీజేపీ ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రంలో నాగుల పంచమి సందర్భంగా సలిగంటిరాజానర్సయ్య మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో మహతీ పిల్లల ఆశ్రమాన్ని సందర్శించారు. బీజేపీ కుటుంబ సభ్యుల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ రాష్ట్ర



బాల్కొండలో పూజలు నిర్వహిస్తున్న శశికళ

కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నవీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం

పెర్కిట్/బాల్కొండ: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని స్థానిక బీజేపీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. నిర్మల్‌లో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు మహేశ్వర్‌రెడ్డి చేస్తున్న దీక్షకు మద్దతుగా వెళ్తున్న కిషన్‌రెడ్డి పెర్కిట్ వద్ద కాసేపు ఆగారు. దీంతో నాయకులు ఆయనను కలిసి సన్మానించారు. అలాగే బాల్కొండలో హైవేపై కిషన్‌రెడ్డికి బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దోళ్ల గంగా రెడ్డి, ఆదిలాబాద్



కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

ఇన్‌చార్జీ అల్జాపూర్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, అంబటి నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు





దొంకేశ్వర్‌లో సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు.. అర్మూర్‌లో..



చందూర్ మండల కేంద్రంలో..

దొంకేశ్వర్/నందిపేట్/మాక్లూర్/ఆర్మూర్‌టౌన్/బోధన్/పెర్కిట్/వేల్పూర్/కమ్మర్‌పల్లి/భీమ్‌గల్/రెంజల్/రుద్రూర్: రాబోయే ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మరోసారి టికెట్ కేటాయించడంపై బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఆర్మూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జీవన్‌రెడ్డి, బాల్కొండ అభ్యర్థిగా ప్రశాంత్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా షకీల్‌ను సీఎం కేసీఆర్ సోమవారం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల పరిధిలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, పటాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుతూ సంబురాలు నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలపారు.



బోధన్ పట్టణంలో..



వేల్పూర్‌లో..



కమ్మర్‌పల్లిలో..

ఆలయాల అభివృద్ధికి రూ. 150 కోట్లు



రుద్రూర్ : బాన్సువాడ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ సహకారంతో ఎండోమెంట్ ద్వారా రూ. 150 కోట్లు కేటాయించినట్లు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కోటగిరి మండలంలోని అడ్కాస్ లింగమయ్య ఆలయంలో సోమవారం నిర్వహించిన శ్రావణమాస పూజా కార్యక్రమానికి స్పీకర్ హాజరై మాట్లాడారు. భక్తి భావన మనిషిని ప్రశాంతంగా ఉంచుతుందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్పీకర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైరన్ రాజశేఖర్, జడ్పీటీసీ శంకర్ పటేల్, మాజీ జడ్పీటీసీ శివరాజ్ దేశాయ్, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధే లక్ష్యం

బోధన్‌టౌన్(బోధన్): మైనారిటీ విద్యార్థుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. బోధన్‌లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మైనార్టీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెట్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభ్యర్థులు టెట్ పరీక్షకు సన్నద్ధం కావడానికి ఈ శిక్షణా శిబిరం ఏర్పాటు చేశామని, 25 రోజులు శిబిరం కొనసాగుతుందన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



బోధన్/రెంజల్: నవీపేట మండలంలోని కోస్లీ గ్రామానికి చెందిన పలువరు మైనారిటీ యువకులు, గంగపుత్ర సహకార సంఘ సభ్యులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. బోధన్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే షకీల్ వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే రెంజల్ మండల కేంద్రానికి చెందిన రజక సంఘం ప్రతినిధులు, సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	బ్లూ బెటిల్-10.10 7.20
	పిజ్జా-3 ది మమ్మీ (తెలుగు) -1.00
	భోళా శంకర్ -4.00
	గదర్-2 (హిందీ) -10.10
స్క్రీన్-2 –	జైలర్ (తెలుగు) -11.45, 3.10, 6.35 10.00
స్క్రీన్-3 –	డీడీ రిటర్న్స్ (తెలుగు) -11.50
	గదర్-2 (హిందీ) -2.35
	జిలేబి (తెలుగు) - 6.10
	యోగి (తెలుగు) - 9.10
స్క్రీన్-4 –	గాంధీ (తెలుగు) - 10.00
	రఘువరన్ బీటెక్ - 1.20
	ప్రేమ్ కుమార్ (తెలుగు) -4.10
	మిస్టర్ (తెలుగు) - 7.20
	డీడీ రిటర్న్స్ (తెలుగు) -10.20

సంక్షిప్తం

సుర్బిర్యాల్‌లో గొడుగుల వితరణ

పెర్కిట్(ఆర్మూర్): సుర్బిర్యాల్ గ్రామంలో సోమవారం గ్రామస్తులకు బీఆర్ఎస్ నాయకులు గొడుగులను పంపిణీ చేశారు. నాయకులు సట్లపల్లి గణేష్, సుధాకర్ రెడ్డి, అశ్విన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎండీఎం సిబ్బందికి చీరలు..

నందిపేట్: మండలంలోని వెల్మల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన సిబ్బందికి ప్రభుత్వం పంపిణీ చేసిన చీరలను ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు


బీఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నిక

మాక్లూర్: మండలంలోని ధర్మోరా గ్రామంలో సోమవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు నీరడి గంగాధర్, మల్లేష్‌గౌడ్‌లు బూత్ కమిటీలను ఏర్పాటు చేసి నియామకపు పత్రాలను అందించారు. నాయకులు శ్రీనివాస్, భూమేష్, నారాయణ, ఎర్రన్న, మధు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

బాల్కొండ: ముప్కాల్ మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం ఎంపీపీ సామ పద్మ అందజేశారు. తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్



మోర్తాడ్/వేల్పూర్: మోర్తాడ్ మండలంలోని పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం జెడ్పీటీసీ బద్దం రవి, సర్పంచ్ కడారి రవి పంపిణీ చేశారు. వేల్పూర్‌లో ఐదుగురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను బీఆర్ఎస్ నాయకులు రేగుల్లరాములు, బబ్బూరు ప్రతాప్‌రెడ్డి, మహేశ్, రవీందర్ తదితరులు పంపిణీ చేశారు.

ప్రజలకు మొక్కలు..

భీమ్‌గల్: హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని 4, 5, 6వ వార్డులలో మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ గున్నాల బాల భగత్, కౌన్సిలర్ నర్సయ్య పాల్గొన్నారు.

రుణమాఫీ వెంటనే చేయాలి

ఎడపల్లి(బోధన్): ప్రభుత్వం ప్రకటించిన రైతులకు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు కోరారు. రైతు రుణమాఫీ చేసిన ఖాతాలో డబ్బు రావడం లేదని సోమవారం వారు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్, నాయకులు మల్లేష్, సుదర్శన్, పోశెట్టి, వైద్యనాథ్, గంగాధర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రెండో వార్డులో సోమవారం భవన నిర్మాణ కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ముకేష్, సంజీవ్‌లు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కౌన్సిలర్ ఖాందేష్ సంగీత, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లు పంపిణీ



వేల్పూర్: వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసిన గొర్రెలను మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. ఎంపీపీ భీమజమున, జెడ్పీటీసీ అల్లకొండ భారతి, సర్పంచ్ ఏనుగు గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట గ్రామంలో పలువురు లబ్ధిదారులకు గొర్రెలను ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత, పశువైద్యశాల అధికారి సందీప్‌రెడ్డి పంపిణీ చేశారు. సిబ్బంది కల్యాణి, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ ఫిజికల్ సైన్సులో 36, బీఎస్సీ సైన్స్ 14, బీఏ 20, బీకాం జనరల్ 17, బీకాం సీఏలో 9 ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో వచ్చి ప్రవేశం పొందవచ్చన్నారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

నవీపేట: మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు 'పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ సుహాసిని ఒక ప్రకటనలో తెలిపారు. నవీపేట, జన్నెపల్లి సెక్షన్‌ల పరిధిలోని వినియోగదారులు సమస్యలను ప్రస్తావించాలన్నారు.

కమ్మర్‌పల్లి తహసీల్దార్‌గా రమేష్

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి తహసీల్దార్‌గా రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేసిన రమేష్ తహసీల్దార్‌గా పదోన్నతిపై కమ్మర్‌పల్లికి వచ్చారు.

వేల్పూర్: వేల్పూర్ తహసీల్దార్‌గా నాగర్జున సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. రెవెన్యూ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.